# పొత్తు నాయకుల దొంగ మాటలు నమ్మకండి

**ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు**

నందిగామ, మే 8, మేజర్ న్యూస్: ఎన్నికలలో ప్రచారంలో భాగంగా బుధవారం నాడు రాఘవ పురం, కమ్మవారిపాలెం, పల్లగిరి గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మేనిఫెస్టోకే ప్రజల విశ్వసనీయత ఉందన్నారు. చంద్రబాబు బూటకపు మాటలను ప్రజలు నమ్మరు .జగనన్న పాలనలో మీ కుటుం బానికి ఎంత మంచి జరిగిందో చూడండి అన్నారు. చంద్రబాబు హయాంలో మీ కుటుం బానికి ఏం జరిగిందో ఆలోచించండి ఎవరు మంచి చేశారో వారినే ఆశీర్వదిం చండి.జగనన్న పాలనలో మీ ఇంటికి వచ్చి వాలంటీర్లు సేవలు అందించారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సభ్యుల ఇళ్ల చుట్టూ మీరు తిరిగారా అని ప్రశ్నించారుజగనన్న హయాంలో మీ గ్రామంలో ఎంత మందికి తరువాయి 2లో..

నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 09 మే 2024 పేజీలు 8


# ఉమ్మడి పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి..!

**బొండా ఉమామహేశ్వరరావు**

విజయవాడ సెంట్రల్,మేజర్న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 58వ డివిజన్ ఇందిరా నాయక్ నగర్ వానపాల వారి వీధి వద్ద నుండి పైపుల రోడ్డు వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు రోడ్ షో ద్వారా ఈ ఎన్నికల ప్రచార రోడ్ షో ను



నిర్వహించారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని,చంద్రబాబునాయుడు అనుభవ తరువాయి 2లో..


3లో..

## తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లేందుకు నరకమే!

# ఏపీలో కూటమిదే విజయం-మోదీ



విజయవాడ,మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్లో కూటమి షోష్ పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతృప్తి వ్యక్తం చేశారు. విజయవాడ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు బుధవారం రాత్రి నిర్వహించి రోడ్,ఖ విజయవంతమైంది. రోడ్షో అయినతరువాత ప్రధాన మంత్రి మోదీ, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎన్నికల ప్రచారం, తాజా పరిస్థితితులపై చర్చించారు. తనకు అందిన సమాచారం మేరకు కూటమిదే విజయమని చెప్పినట్టు సమాచారం. ఊహించినదానికంటే ఎక్కువ సీట్లే వస్తాయని,జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తరువాయి 2లో..


6లో..

## ఆశీర్వదించి గెలిపించండి-అవినాష్

## లాయర్ల కష్టానికి ఫలితం దక్కుతుంది


4లో..


4లో..

అట్టడుగు వర్గాలు సంపన్న వర్గాలుగా మారాలంటే

## ఉమ్మడి కూటమి అధికారంలోకి రావాలి

# అభివృద్ధిని చూసి ఆదరించండి

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**

,విజయవాడ సెంట్రల్,మేజర్న్యూస్: పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రభుత్వ పథకాలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపాయని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు



ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 33వ డివిజన్ సత్యనారాయణపురం లో బుధవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో కలిసి ఇంటింటికి వెళ్లారు. తెలుగుదేశం హయాంలో ఈ ప్రాంతం ఎంతగా వెనుకబడిందో.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ మేర అభివృద్ధి సాధించిందో స్థానికులకు వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం తరువాయి 2లో..

ఎన్నికలలో నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా

# పోలింగ్ విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

గన్నవరం,మే8,మేజర్ న్యూస్:ఎన్నికలలో నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా పోలింగ్ విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిఓలు, ఏపీవోలకు సూచించారు. 71- గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రిసైడింగ్



అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిఓలకు, ఏపీవోలకు పోలింగ్ నిర్వహణలో ముఖ్యాంశాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాగా చదివిన విద్యార్థులు మాత్రమే పరీక్షల్లో పాస్ తరువాయి 2లో..

ప్రజల ఆత్మగౌరవాన్ని

# కోనాలని చూస్తున్న సుజనా

**-షేక్ ఆసిఫ్**

**-సుజనా వంటి బ్యాంకుల దొంగలను తరిమికొట్టాలి**

**-హోల్సేల్ పూలమార్కెట్లో ఆసిఫ్ ప్రచారం**

విజయవాడ పశ్చిమ , మేజర్ న్యూస్ : పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని కొనుగోలు చేసి గెలవాలని చూస్తున్న బ్యాంకు దొంగ సుజనాచౌదరిని ప్రజలు తరిమికొట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ



నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. నగరంలోని వ్యాపార వర్గాలందరికీ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అండదండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)

## పొత్తు నాయకుల దొంగ మాటలు నమ్మకండి

ఇళ్ల పట్టాలు వచ్చాయో చూడండి.జగనన్న కాలనీ లలో ఎన్ని ఇళ్ళు కడుతున్నారో చూడాలన్నారు. చంద్రబాబు నాయుడు మీ గ్రామంలో.... ఏమైనా ఇళ్ల పట్టాలు ఇచ్చాడా.... ఆలోచించండి.... తెలుగు దేశం పార్టీ మీకు, మీ కుటుంబాలకు మీకు చేసిన మేలు ఏంటో చూడండి అన్నారు.ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి జగనన్నను గెలిపించండిమరొకసారి సుపరిపాలనను కొనసాగించండి అంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

## ఉమ్మడి పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి..!

మున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యింది అన్నారు.దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి  కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు ?20 రూపాయలు పైనే పెంచారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు గారికి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అని అన్నారు.

నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారు అని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను  జగన్మోహన్ రెడ్డి మోసం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని, ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాల  లోనే బట్టబయలైంది అని ఆరోపించారు.ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటు వంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా చంద్రబాబునాయుడు  అయితేనే న్యాయం చేస్తారని,తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడ్డాయని కాబట్టి గెలుపు మనదే అని ధీమావ్యక్తం చేశారు.

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలందరికీ %=ూజ% బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నలను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %ుశీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు.

ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 10 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి  మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్ని ని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొండా ఉమా మహేశ్వర రావు ని గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అలా తారక రామారావు, పెరియా సోమేశ్వరరావు, ఎరుబోతు రామారావు, శ్రావణి, ఫిరియా జగదాంబ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కోనాలని చూస్తున్న సుజనా

 ఛటర్జీ ఆధ్వర్యంలో బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని హోల్‌సేల్ పూలమార్కెట్‌లో షేక్ ఆసిఫ్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని



మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి అండగా ఉండాలని కోరారు.ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఆరు వందలకుపైగా వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చారనీ, కానీ అందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని అందువల్లే 2019లో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబును రాష్ట్ర ప్రజలు ఇంటికి పంపిచారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాల్లో 99 శాతం నిలబెట్టుకున్నారని వివరించారు. అనేక రంగాల్లో విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. ఒక్క పశ్చిమ నియోజకవర్గంలోనే రూ.850 కోట్ల మేర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని వివరించారు. సుమారు రూ.450 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించాలన్నారు. బ్యాంకులను మోసం చేసి వేల కోట్ల రూపాయాల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన నాయకులను నియోజకవర్గం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు. గుండు అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు సయ్యద్ రఫీ, కార్యదర్శి డి.విటల్‌కుమార్, కోశాధికారి ప్రకాష్,  సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, ఏ ప్రకాష్, గంగాధర్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు నిర్వహించాలి

అవుతారు, అదేవిధంగా ఎన్నికలు కూడా పరీక్షల వంటివే, కావున ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవి అర్థం చేసుకోవాలని, తద్వారా నిబంధనల పట్ల అవగాహన కలిగి పొరపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్కు సకాలంలో చేరుకోవాలని, ఆలస్యంగా వస్తే రిజర్వులో పెడతారనే అపోహలు వీడాలన్నారు. అనవసర కారణాలతో విధుల నుండి మినహాయింపులు కోరవద్దని సూచిస్తూ, సహేతుకమైన కారణం ఉంటే మినహాయింపు ఇస్తామన్నారు. పొరపాటు జరిగినప్పుడు అనవసర అయాందోళనలకు గురికాకుండా నిజాయితీగా రిపోర్ట్ చేయాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారిగా ఏఏ రిపోర్టులు, ఎప్పుడెప్పుడు, ఏ ఏ ఫారాల్లో ఇవ్వాలి అనే విషయాలు ముందుగా అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఫారంలో కాలమ్స్ చదువుకుని సరైన సమాచారంతో నింపాలని సకాలంలో ఖచ్చితమైన రిపోర్టులు పంపాలన్నారు.బ్యాలెట్ యూనిట్-వివి ప్యాట్-కంట్రోల్ యూనిట్ లను కనెక్ట్ చేయడంలో సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్, గన్నవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, బాపులపాడు తాసిల్దార్ ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి

మీడియాతో మాట్లాడారు. దేశంలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డిలా ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి మరొకరు లేరని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శకతను చాటారన్నారు. కానీ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుర్తుకురాని పేదల సంక్షేమం.. బాబుకు ఉన్నట్లుండి గుర్తుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు ఆయన పన్నుతున్న కుట్రలను ప్రజలందరూ గమనిస్తు న్నారన్నారు. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదులు చేసి, పేదలకు అందాల్సిన పథకాలను అడ్డుకుంటూ.. బాబు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతున్న కూటమికి బుద్ధి చెప్పేందుకు ప్రతిఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. సంక్షేమ ఫలాలు మరింత ముందుకు వెళ్లాలంటే.. సంక్షేమ సారథి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. అలాగే వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీని అందించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏపీలో కూటమిదే విజయం-మోదీ

ఉన్నదని తెలుస్తోందని వారితో మోది అన్నట్టు భోగట్టా.బోటీ అవంతరం గన్నవరం విమానాశ్రయం నుంటి మోదీ బయలు దేరారు.

**రోడ్‌షో సరికొత్త చరిత్ర సృష్టించింది-చంద్రబాబు**

ప్రధానమంత్రి మోదీ, పవన్ కళ్యాణ్‌తో నిర్వహించి రోడ్‌షో సరికొత్త చరిత్ర సృష్టించింది తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు.భారీ ప్రజా స్పందన ఎంతో ఆనందంగా ఉందన్నారు.మూడు పార్టీ అధినేతలకు లభించిన ప్రజాభిమానం ఆశాజనంకంగా ఉంటాయన్నారు.ఎన్నిక తరువాత 4వతేదీన కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**ఈ జ్ఞాపకాలు ఎప్పటీ గుర్తుండిపోతాయి-పవన్ కళ్యాణ్**

విజయవాడలో ప్రధాన మంత్రి రోడ్ షో విజయవంతంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.మోదీ తలపెట్టిన వికసిత్ భారత్ కోసం తాము కృషి చేస్తున్న చెప్పారు.ప్రధానితో పాల్గొన్న ఎన్నిక ప్రచారం ఎంతో విలువాందన్నారు. ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తిండిపోతాయని పవన్ తెలిపారు.



# గద్దె రామ్మోహన్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీలేదు

## వైసీపీ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్

విజయవాడో తూర్పు,మేజర్‌న్యూస్: పదేళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసిన గద్దె రామ్మోహన్ నియోజకవర్గ అభివృద్ధి కి చేసిందేమీ లేదని వైసీపీ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్ విమర్శించారు. వైసీపీకి ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ ఏపీఐఎస్సీ కాలనీలో నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దేవినేని అవినాష్ విస్తృతస్థాయిలో పర్యటించారు. ఇంటింటికి వెళుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం అవినాష్ మాట్లాడుతూ 4వ డివిజన్లో 14 కోట్ల రూపాయలతో అభివద్ధి పనులు చేపట్టామన్నారు..60 కోట్ల మేర సంక్షేమ కార్యక్రమాలు అందించామని తెలిపారు. జగన్ పాలన పట్ల ప్రజలంతా సంత్రుప్తి వ్యక్తం చేశారు. పదేళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసిన గద్దె రామ్మోహన్ నియోజకవర్గ అభివృద్ధి కి చేసిందేమీలేదని విమర్శించారు. వైసీపీకి ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు.



# Format C-1

**[For candidate to publish in Newspapers, TV]**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India &Anr.)

**Name and Address of Candidate: Barre SreenivasaRao (Jai Bheem Srinivas)**
**Name Of Political Party:Telugu Rajadhikara Samiti Party**
**Name Of Election : AP General Elections-2024.**
**Name of Constituency: 12-Vijayawada Parliament Constituency**
**I,Barre SreenivasaRao (Jai Bheem Srinivas) ,a Candidate for the above mentioned election ,declare for public information the following detals about my Criminal Antecedents:**

| Sl.No | Pending Criminal cases | | | Details about cases on Conviction For criminal of Offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No and Status of Case | Section(s) of Act Concerned and Brief description of offence(s) | NameofCourt&Date(s)ofOrder(s) | DiscriptionofOffence(s)&Punishment imposed |
| 1 | III Addl. Junior Civil Judge, Vijayawada | CrNo.629/17,Satyanaryan Puram PS&Pending | Sec417,467,420IPC & Cheating, Dishonestly | Not Applicable | Not Applicable |
| 2 | Not Known | CrNo.926/20 Bhavanipuram P.S&UI | Sec182,506IPC&155(2) CrPC&False Information, Criminal Intimidation | Not Applicable | Not Applicable |
| 3 | Not Known | CrNo.574/22, Kanchikacherla,P.S &UI | Sec447,506,r/w34IPC&Criminal Trespass & Criminal Intimidation | Not Applicable | Not Applicable |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl. No | Name of Court & date(s) of order(s) | Description of offence(s)& punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NIL AND HENCE NOT APPLICABLE | | | |

# పేదల వెల్ఫేర్ కు అడ్డు తగిలితే కూటమి పార్టీలకు ఫేర్‌వెల్ పలకడం ఖాయం

ఫోటోరైటప్: 8ఎంటివిం5

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పేద, మధ్య తరగతి ప్రజల వెతలు తీర్చడానికి, వారికి సంక్షేమ పథకాలు అందించడానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రయతిస్తున్నారని, పేదల వెల్ఫేర్ కు అడ్డు తగిలితే, కాల కూట కూటమి పార్టీలకు ఓటర్లు ఈ నెల 13 వ తేదీన ఫేర్‌వెల్ పలకడం ఖాయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తేల్చి చెప్పారు.

బుధవారం ఆయన మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో 45, 46, 37వ డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు డివిజన్లలో మహిళలు ఆయనకు స్వాగతం పలికారు. వైఎస్సార్ సిపి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి జగనన్న అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని క్రిష్ణమూర్తి (కిట్టు) ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం పథకాలు ఇప్పటికి ఇప్పుడు కొత్తగా



తీసుకురాలేదని, అవి ఆన్ గోయింగ్ పథకాలని అన్నారు. మూడేళ్ళ క్రితం కరోనా వచ్చి రాష్ట్ర ఆదాయాలు తగ్గినా జగనన్న సంకల్పం ఎక్కడా చెదరలేదుని, ఆయన దీక్ష మారలేదన్నారు. ప్రజలకు చేస్తున్న మంచిలో ఎక్కడా ఆయన తగ్గలేదన్నారు. ప్రజలకు ఏమీ చేయడం లేదని, ఏదీ అందలేదని విమర్శించే ప్రతిపక్షం పార్టీలకు అవకాశం ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. జగనన్న ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎప్పుడు, ఏ నెలలో ఇస్తున్నాం అన్నది ఎలాంటి సందేహాలకు తావు లేకుండా లబ్దిదారులు కూడా మెరుగ్గా వారి కుటుంబ అవసరాలను ప్లాన్ చేసుకునే దిశగా అమలు చేసిందని పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) అన్నారు. ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా తనిఖీ చేయడంతో పాటు, ఎలాంటి లంచాలకు, వివక్షకు తావు లేకుండా ఏ నెలలో ఏ పథకం వస్తుందో చెబుతూ, ఏకంగా 'సంక్షేమ కేలండర్ 'నే విడుదల చేసి ఆ ప్రకారం క్రమం తప్పకుండా అమలు చేస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్న నిఖార్సైన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఇదేనన్నారు.

# జనరల్ ఎలక్షన్,పోలీస్ అబ్జర్వర్ లను కలిసిన ఫిర్యాదుచేసిన కొనకళ్ళ నారాయణరావు

మచిలీపట్నం,మేజర్‌న్యూస్ : కృష్ణా జిల్లాకు విచ్చేసిన మచిలీపట్నం పార్లమెంట్ సిగ్మెంట్ కు నియమితులైనటువంటి జనరల్ ఎలక్షన్ అబ్జర్వ్ జాన్ కింగ్స్లి ఐఏఎస్, పోలీస్ అబ్జర్వర్ అక్కునూరు ప్రసాద్ ప్రళద్ ఐపీస్ లను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ పార్లమెంట్ సభ్యులు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు. అనంతరం మచిలీపట్నం పార్లమెంట్





సిగ్మెంట్ నందు ఉన్నటువంటి తాజా ఎన్నికల పరిస్థితులను, ప్రభుత్వ అధికారులు, కొంతమంది పోలీస్ అధికారులు అధికార వైసిపి పార్టీకి అందిస్తున్న సహాయ సహకారాలు గురించి వారికి వివరించారు. అటువంటి ప్రభుత్వ అధికారులను వెంటనే ఎన్నికల విధుల నుండి తప్పించాలని కోరుతూ అదేవిధంగా క్రిటికల్ నియోజకవర్గాలైనటువంటి గన్నవరం గుడివాడ నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకుండా సంబంధిత పోలీస్ బలగాలను మరింత పెంచి, ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేలాగా చర్యలు చేపట్టాలని కోరుతూ వారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యార్లగడ్డ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నన్నపనేని కు కండువా వేసి ఆహ్వానించిన సౌమ్య

నందిగామ, మే 8, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. టీడీపీ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కంచికచర్ల మండల వైసీపీ కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, సీనియర్ నాయకులు



గుదే శ్రీధర్ ముఖ్యనేతలు, కార్యకర్తలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. కంచికచర్ల గ్రామ, మండల పార్టీ నేతల నేతృత్వంలో బుధవారం నందిగామ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య నన్నపనేని నరసింహారావు, గుద్దె శ్రీధర్ వారి అనుచరులకు పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాలలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిక్షణం ప్రజల కోసం-జోగి రమేష్

కంకిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కోమటిగుంటలాకులు, జగన్నాథపురం, క్రిస్టియన్ పేట, కందనంపాడు గ్రామం నందు మంత్రి జోగి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, గ్రామాలలో



ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లేందుకు నరకమే!

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణాజిల్లా మచిలీపట్నం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లేందుకు దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. మంగళవారం రాత్రి గాలి వాన రావడంతో చెట్లు నేలకొరిగాయి. తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో చెట్లు నేలకొరగటం కార్యాలయంలోని పార్కింగ్ లాగా వాహనాలు నిలపటంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో



తెలియక నానా అవస్థలు పడుతున్నారు. ప్రజలు ఇబ్బందులు గమనించిన అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో అధికారులపై మండిపడుతున్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోనే అధికారులు చర్యలు ఇలా ఉంటే మండలాల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చు

## సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలో గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏవైనా విజ్ఞాపనలు ఫిర్యాదులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయా నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరహర సింగ్ బంగర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. తాను గన్నవరం కేసరపల్లిలో ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల అతిథి గృహంలో బస చేస్తున్నట్లు, విషయ తీవ్రతను బట్టి సెల్ నెంబర్ 871 2693654 సంప్రదించవచ్చని తెలిపారు.



# లాయర్ల కష్టానికి ఫలితం దక్కుతుంది

**-అధికారంలోకి రాగానే ఆ నల్లచట్టం రద్దు**
**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-బెజవాడ బార్ అసోసియేషన్ మెంబర్స్ తో ఆత్మీయ సమావేశం**
**-సమావేశంలో పాల్గొన్న కేశినేని చిన్ని, గద్దె, బొండా**

విజయవాడ,మేజర్‌న్యూస్:జగన్ తెచ్చిన నల్లచట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కి వ్యతిరేకంగా లాయర్లు చేసిన న్యాయపోరాటం ప్రజల్లో అవగాహన పెంచింది. ప్రజల్లో జగన్ తీరుపై వ్యతిరేకత ప్రజంభనమైందని,ప్రజల చైతన్యవంతుల్ని చేసిన లాయర్ల కష్టానికి త్వరలోనే ఫలితం రాబోతుందని టిడిపి విజయవాడ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గవర్నర్ పేటలో సివిల్ కోర్ట్ కాంపౌండ్ లో గల ది బెజవాడ బార్ అసోసియేషన్ హాల్ లో ది బెజవాడ బార్ అసోసియేషన్ మెంబర్స్ తో ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్ , బొండా ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సంద్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలో రావటం ఎంత అవసరమో విజ్ఞులైన న్యాయవాదులకి తెలుసునన్నారు. జగన్ అరాచకపాలనపై లాయర్లు ఎన్నో న్యాయ పోరాటాలు చేశారని తెలిపారు. ఆ విధంగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై కూడా చేసిన



పోరాటం ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన పెరగటానికి ఎంతో దోహదం చేసిందన్నారు. చంద్రబాబు అధికారంలో రాగానే ఈ చట్టాన్ని రద్దు చేసేందుకు రెండో సంతకం చేయనున్నారని తెలిపారు. మీ బార్ అసోసియేషన్స్ కి ఏ సమస్య వచ్చినా తామంతా అందుబాటులో వుంటామని, మీరు మా దగ్గరకి రానవసరం లేదని తామే వస్తామని మాట ఇచ్చారు. అనంతరం గద్దె రామ్మోహన్ , బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం , పూర్తి కావాలంటే ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థుల్ని గెలిపించి చంద్రబాబును అసెంబ్లీకి పంపించేందుకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్త చంద్రమౌళి, జనరల్ సెక్రటరీ అరిగల శివరామప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గుండూరి వెంకటరామశర్మ, జాయింట్ సెక్రటరీ కలతోటి క్రాంతి కుమార్, లేడీ సెక్రటరీ సిద్ధబత్తిని రాజ్యలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, గెడ్డం రాజేశ్వరరావు, ఎనుబోతు సుబ్రహ్మణ్యంలతో పాటు ప్రముఖ లాయర్లు పాల్గొన్నారు.

# వైసిపి లో చేరిన కాపు సేన అధ్యక్షుడు కర్రీ రమేష్

నందిగామ, మే 8, మేజర్ న్యూస్:వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు కర్రీ రమేష్ చేరారు.జనసేన పార్టీ 19 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వరకాల నాగేశ్వరరావు, మెల్లంపూడి వీరబాబు, కర్రి పవన్, పున్నవెల్లి శ్యామల తో పాటు 30 కుటుంబాలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ కండువా చేసే ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ కాపుల సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపులకు ఉన్నత పదవులు, ఉన్నత అవకాశాలు ముఖ్యమంత్రి వైయస్ జగన్ కల్పించారు.నందిగామ నియోజకవర్గంలో కాపులకు అత్యున్నత గౌరవ పదవులు అందించింది.నందిగామ గాంధీ





సెంటర్లో వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని... సగర్వంగా ఏర్పాటు చేసింది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే.... కాపులకు అధికంగా ఉన్న అనాసాగరం గ్రామానికి కూడా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేశారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా...

**-కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-ఎపి ఆర్యవైశ్య మహిళ విభాగ్ ఆత్మీయ సమావేశం**
**-సమావేశంలో పాల్గొన్న కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్**

విజయవాడ,మేజర్‌న్యూస్:ఆర్యవైశ్యలకి కష్టసుఖాల్లో అండగా వుంటానని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. ఎపి ఆర్యవైశ్య మహిళా విభాగ్ అధ్యక్షురాలు కొప్పురావూరి రజిని ఆధ్వర్యంలో ఎపి ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఆత్మీయ సమావేశం బుధవారం గురునానక్ కాలనీలోని కమర్షియల్ ట్యాక్స్ కాలనీ జరిగింది. ఈ కార్యక్రమంలో కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, సేవ గుణం కలిగిన ఆర్యవైశ్యులు చాలా విజ్ఞులు అని కొనియాడారు. వారు ఎటువైపు నిలబడితే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సారి ఆర్యవైశ్యులు తొంభై శాతంకి పైగా టిడిపికి మద్దతుగా నిలుస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయన్నారు. చంద్రబాబు ఆర్యవైశ్యుల ఆకాంక్షలకి ప్రతిబింబించే విధంగా మ్యానిఫెస్టో లో కోణిజేటి రోశయ్య స్మృతి వనం ఏర్పాటు చేస్తామని పొందుపర్చారు. అలాగే



ఆర్యవైశ్య నాయకులతో చంద్రబాబు మాట్లాడి వాసవీ మాత ఆత్మార్పణం రోజును వేడుకగా ప్రభుత్వం అధికారంగా నిర్వహించే అంశం కూడా మ్యానిఫెస్టోలో పెట్టినట్లు చెప్పారు. ఆర్యవైశ్యులకి జగన్ ప్రభుత్వం ఏ మాత్రం ఉపయోగపడక పోగా, తీవ్ర ఇబ్బందులకి గురిచేసిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం త్వరగతిన మొదలుపెడతారని,అప్పుడు వ్యాపారస్తులకి మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. ఇందుకోసం ఎన్డీయే అభ్యర్థులను సైకిల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బారాయుడు, తెలుగుదేశం నాయకులు కోణిజేటి రమేష్, దర్శి వాసు, వి.వి.కె.నరసింహారావు, ఆర్యవైశ్య మహిళా విభాగ్ సభ్యులు పసుపర్తి పుష్పనాగలక్ష్మీ, మారం రోజా, గార్లపాటి విద్యావతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని గెలిపించండి

**కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య**

నందిగామ, మే 8, మేజర్ న్యూస్: టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. నందిగామ పట్టణం 9 ,10 ,12 వార్డుల్లో తంగిరాల సౌమ్యకు ప్రజలు ఘనస్వాగతం పలికారు.



అడుగడుగునా పూలవర్షంతో సాధరంగా ఆహ్వానించి అభిమానం చాటు కున్నారు.ఎన్నికల సమయం దగ్గరపడటంతో పట్టణంలో కూటమి అభ్యర్థి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గీత మందిరం వద్ద తెలుగు మహిళలు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ ఇంటింట ప్రచారం చేస్తున్నారు. పలువురు వైసీపీ నేతలు భారీగా టీడీపీలో చేరుతు న్నారు. రాష్ట్రం, నియోజకవర్గంలోలో అభివృద్ధి జరగాలంటే టీడీపీతోనే సాధ్య మని అన్నారు. మాయ మాటలతో మోసం చేస్తున్న మొండితోక వసూల్ బ్రదర్స్ కు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల న్నారు.కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య స్థానిక నేతల సమక్షంలో పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో వివిధ హోటల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాలు సంపన్న వర్గాలుగా మారాలంటే ఉమ్మడి కూటమి అధికారంలోకి రావాలి

**కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం చిన్నాపురం, నెలకుర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. మహిళలు, ప్రజలు ప్రతి గడపలో పూల వర్షం, మంగళ హారతులు, గజమాలు, పాలాభిషేకాలు తో స్వాగతం పలికారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ని తిట్టు ఫైల్ పట్టు అనే ధోరణి లో పేర్ని నాని ఐదేళ్ల పాలన సాగింది. తండ్రి అయిదు సంవత్సరాల్లో వెలగబెట్టలేనిది కొడుకు వచ్చి వెలగబెడతారంటే నమ్మే



పరిస్థితుల్లో ప్రజలు లేరు అన్నారు. మచిలీపట్నంలో ఏ ఇంటిని అడిగినా చెప్తారు ఎవరి పాలనలో మచిలీపట్నం అభివృద్ధి చెందిందో అని అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో చిన్నాపురం గ్రామంలో అనేక విధాలుగా అభివృద్ధి లో ముందుకు నడిపించాం. అప్పటి కేంద్ర మంత్రిగా ఉన్న కొణిదెల చిరంజీవి నిధులు నుంచి చిన్నాపురం గ్రామంలో అయ్యప్ప నగర్ కాలనీలో ప్రతి వీధికి సిమెంట్ రోడ్లు ను నిర్మాణం చేశాం అని అన్నారు.

## తాతయ్యను గెలిపించాలని రామలక్ష్మి ఇంటింటి ప్రచారం

జగ్గయ్యపేట, మే 8, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య విజయాన్ని కోరుతూ పట్టణంలోని 10 ,11 వార్డుల్లో పదో వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి తాతయ్యతోనే సాధ్యమని ఆమె తెలిపారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా కేశినని చిన్నిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యను భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొర్రకూటి సైదులు, 11వ వార్డు టిడిపి ఇంచార్జ్ కొర్రకూటి వెంకటేశ్వరరావు (బొబ్బిలి) టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# తెలుగుదేశంలోనే సగరాల అభివృద్ధి సాధ్యం!

**బొండా ఉమామహేశ్వర రావు**

విజయవాడ సెంట్రల్,మేజర్‌న్యూస్:సింగ్ నగర్ లోని గుజ్జల సరళాదేవి కళ్యాణ్ మండపం నందు సగరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి బొండా ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం రాగానే సగరులను బిసి గ్రూపు నుంచి బిసి %ూా% కేటగిరీకి మారుస్తామని హామీఇచ్చారు. జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్కు నిధులు స్వయం ఉపాధి రుణాలు ఇస్తామని, రోడ్లు మరియు భవన నిర్మాణ కాంట్రాక్టులో సగరులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని గతంలో సగరులు కోరినట్లుగానే ఇతర బీసీ కులాలతో పాటు 50 సంవత్సరాల వయసుకే 4000 పెన్షన్ ఇస్తామన్నారు. నిర్వీర్యంగా ఉన్న సగర ఫెడరేషన్ డెవలప్ చేసి సగర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చేసి రూ. 80 కోట్లు నిధులను కేటాయించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని తెలిపారు. సగరుల కుల మూలపురుషుడు భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా చేస్తూ జీవోని ఇచ్చినది



తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడుదే అన్నారు. సగర కులాన్ని ఎవరైనా ఉప్పర సోది ఉప్పర్ మీటింగ్ అని అనుచిత వ్యాఖ్యలతో కించపరిస్తే ఇండియన్ పీనల్ కోర్టు 1886 కింద వారిని శిక్షార్హులను చేస్తూ జీవో ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరిద్దరిస్తామని చెడ్డబద్ధంగా కుల గణన నిర్వహిస్తామని చంద్రన్న బీమా 10 లక్షలతో పునరుద్ధిస్తామని పెళ్లి కానుకలు ఒక లక్షకు పెంపు శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందిస్తామని విద్యా పథకాలు అన్ని పునరుద్ధిస్తామని బీసీ భవనాలు కమ్యూనిటీ హాళ్లు నిర్మాణాలు ఏడాదిలో పూర్తి చేస్తామని షరతులు లేకుండా విదేశీ విద్యా అమలు చేస్తామని బొండా ఉమ తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగర సంగం అధ్యక్షుడు జంపన వీర శ్రీను,గుర్రం సుబ్బారావు, గుర్రం నాగేశ్వరావు, గుర్రం శ్రీనివాసరావు, నక్క నాగరాజు, నక్క గోవిందు ,నంద్యాల నరసింహ ,గాదే బుజ్జి, కలవకొల్లి రాము, ముద్ర బోయిన దుర్గారావు, కొండ రాంబాబు, కొండా మహా లక్ష్మయ్య, పాలు బుజ్జి, కుంచాల సావిత్రి,నక్క వెంకట్ , కటారి ప్రవీణ్,పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యం-కాగిత శిరీష

కృత్తివెన్ను మే 3,మేజర్ న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష అన్నారు. బుధవారం



మండల పరిధిలోని గరిశపూడి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అలాగే మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా జనసేన పార్టీ నుంచి వల్లభనేని బాలశౌరి పోటీ చేస్తున్నారని ఆయన గుర్తు గాజు గ్లాస్ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు ముద్రను ఉమ్మడి అభ్యర్థులైన సైకిల్ , గాజు గ్లాస్ గుర్తులపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు,ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన మండల అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు, బిజెపి మండల కన్వీనర్ ఏసురాజు, నాయకులు , నాగిడి చెన్నకేశవరావు, యాదమ రెడ్డి కొండ, బస్వాని బంగారు రాజు,బొర్రా ఏడుకొండలు,దాసరి బాలజేసు , పాలపర్తి తాతాజీ ,అందె పెదకాపు, కొప్పర్తి రంగారావు వాటల నాగార్జున, తిరుమాని ఏడుకొండలు,బోమ్మిడి బాలకృష్ణ, సూరగాని బ్రహ్మం, తమ్ము మురళి, వీర్రాజు,కర్రింశెట్టి చిన్నారి, కాకర బాలశౌరి,వలవల తాతాజీ,బాడిత నాగబాబు,పడవల కొండలరావు, నడకుదుటి ఆంజనేయులు, తిరుమలశెట్టి చంద్రమౌళి, పడమటి మోహనరావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమం,అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**-ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-పశ్చిమంలో ప్రభంజనంలా పసుపు గాలి**

**-వైసిపికి మైనార్టీ మహిళలు గుడ్ బై**

విజయవాడ, మేజర్ న్యూస్ : పశ్చిమ నియోజక వర్గం నుంచి మైనార్టీలు చంద్రబాబు పాలనలో సంక్షేమం, మైనార్టీ హక్కుల పరిరక్షణ సాధ్యమని నమ్మి ఆ పార్టీ వీడి టిడిపిలో వస్తున్నారు. ముఖ్యంగా మైనార్టీ మహిళలు వారి సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యమని విశ్వాసంతో రావటం ఎంతో సంతోషంగా వుందని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్ల మెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్ ఆధ్వర్యం లో కేశినేని శివనాథ్ సమక్షంలో వైసిపి మహిళా నాయకురాలు మోబీన, నసీమా, సుల్తానా బుధ వారం టిడిపిలో చేరారు. వీరికి మద్దతుగా 50వ డివిజన్ కి చెందిన వందమంది వైసిపి మైనార్టీ మహిళలు పసుపు కండువాలు కప్పుకున్నారు. వీరందరికీ కేశినేని శివనాథ్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగన్ ముస్లింలకు ఏ సంక్షేమం అందించలేదని, రంజాన్ తోఫా నిలిపివేయటంతోపాటు, దుల్హన్ పథకాలు రద్దు చేశాడన్నారు. టిడిపి పాలనలో రంజాన్ సమయంలో మసీదుల మరమ్మతులకు నిధులు, షాదీ ఖానాలు, హజ్ యాత్రకు వెళ్లేవారికి సబ్సీడీ అందించడం జరిగిందని తెలిపారు. వచ్చే కూటమి ప్రభుత్వంలో ముస్లీం మైనార్టీలకు అన్ని విధాల అండగా నిలుస్తామని హామీ ఇవ్వటంతో పాటు పార్టీలో చేరిన వారు ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపుకి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షు రాలు చెన్నుపాటి ఉషారాణి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసి నుండి ముందస్తు అనుమతి పొందాలి

ఫోటోరైటప్: 8ఎంటిఎం1

**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఈనెల 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు గాని ఇతరులు గాని వారికి సంబంధించిన ఎన్నికల రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రింట్ మీడియా (వార్తాపత్రికల)లో ఈనెల 12, 13 తేదీలలో ప్రచురించే ముందు తప్పనిసరిగా ఎంసీఎంసి నుండి ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 12, 13వ తేదీలలో వార్తాపత్రికల్లో (ప్రింట్ మీడియాలో) ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా ఎవరైనా సరే ఎన్నికల రాజకీయ ప్రచార



ప్రకటనలు ప్రచురించుకోవాలంటే రెండు రోజులు ముందుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ) ని సంప్రదించి దరఖాస్తులు అందజేసి వారికి కావలసిన అనుమతులు ముందస్తుగా పొందాలని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అలాగే వార్తాపత్రికలు(ప్రింట్ మీడియా) యాజమాన్యం కూడా ఈ విషయం గమనించి వారి పత్రికలలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల, ఇతరుల రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించే ముందు తప్పనిసరిగా ఎం సి ఎం సి నుండి పొందిన అనుమతి ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించిన తర్వాతనే వారి పత్రికలలో ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. కావున పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులు తమ రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతులు పొంది జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులను జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

# పశ్చిమ వైసీపీలో భారీగా చేరిన జనసేన యువకులు

విజయవాడ పశ్చిమ , మేజర్ న్యూస్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నాయకులు వరద ప్రసాద్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ మరి పిళ్ళారాజేష్ సారధ్యంలో రెడ్డిపల్లి నవీన్ 51 వ డివిజన్ జనసేన ప్రధాన కార్యదర్శి, వివిధ పదవుల్లో ఉన్న సుమారు 100



మంది వైయస్సార్ పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు చూసి ఆకర్షితులై రాబోవు ఎన్నికల్లో ఆసిఫ్ కు భారీ మెజార్టీతో గెలిపిస్తామని రెడ్డిపల్లి నవీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మహొత్తరమైన పథకాలు సంక్షేమం యువకు లకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,నాని, రెడ్డిపల్లి గంగ, కోటయ్య, పవన్, చిట్టి, వాసు, టాగూర్, నాని, అశోక్ తదితరులు పార్టీలో చేరడం జరిగింది.

# ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం (మే 8) సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ నాయకత్వంలో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి నందు అన్నదానం మరియు మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మచిలీపట్నం మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆశాలత అన్నదాన



కార్యక్రమాన్ని, సర్వజన ఆస్పత్రి డాక్టర్ గీతావాణి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ కొండపల్లి రాంబాలాజీ, సీనియర్ ఎంసీ మెంబర్ రాష్ట్ర నాయకులు కొత్త గుండు రమేష్ లు అన్నదానం, మజ్జిగ పంపిణీ చేయగా రెడ్ క్రాస్ సభ్యులు నిరంజన్ రావు, రామచంద్రరావు, పాండురంగారావు, మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రెడ్ క్రాస్ బృందాన్ని ఆసుపత్రి డాక్టర్ లు, రోగుల సహాయకులు అభినందించారు.

# నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి అండగా వైసీపీ ప్రభుత్వం

**-నాయీ బ్రాహ్మణులను చంద్రబాబు ఘోరంగా అవమానించారు**

**-పశ్చిమ వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్**

విజయవాడ పశ్చిమ , మేజర్ న్యూస్ : నాయీ బ్రాహ్మణుల తోకలను కట్ చేస్తానంటూ ఘోరంగా అవమానించిన చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో బుద్ది చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి పైడాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షేక్ ఆసిఫ్ హాజరయ్యారు.

బీసీలను వెనుకబడిన వర్గాలుగా కాకుండా దేశానికి వెన్నుముకగా జగన్‌మోహన్‌రెడ్డి భావిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. చంద్రబాబు బీసీలను పూర్తిగా ఓటుబ్యాంకుగా చూసుకొని వారిని వాడుకున్నారని, వారికి చేసిన మేలు ఏమి లేదని పేర్కొన్నారు. 14 సంవత్సరాల చంద్రబాబు పాలనలో బీసీలకు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలయ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులు తప్పనిసరిగా ఉండాలని జీవో ఇచ్చిన ఘనత తమదేనన్నారు. ఆలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉత్తర్వులు ఇచ్చన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. వెనుకబడిన వర్గాలను అడుగడుగున మోసం చేసిన చంద్రబాబును ఇంటికి పంపించేందుకు బీసీ వర్గాలన్ని కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర డైరెక్టర్ మల్కాపురం కనకారావు, ద్రాక్షారపు రాము, ఎలమంచి రాజశేఖర్, పైడాడ శివప్రసాద్ వందలాదిమంది నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులతో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆత్మీయ సమావేశం

నందిగామ,మే8,మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులతో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రశాంతంగా వ్యాపారం చేసుకున్నామని మాకు ఎటువంటి అధికారులు ఒత్తిడిలు లేవు మావద్ద ఎలాంటి చందాలు వసూలు చేయలేదు మాకు సాయం కావాలని వెళ్తే ఎన్నో విధాలుగా సాయం చేశారని వ్యాపారస్తులు అన్నారు. 2019లో జగన్మోహన్రావును గెలిపించిన తర్వాత ఈ ఐదేళ్లలో మొండితోక సోదరులు ఎప్పుడు వారు మా వద్ద ఎప్పుడు ఏమీ ఆశించలేదు వారే మాకు అనేక రకాలుగా సహాయం చేశారు జగన్ మోహన్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే అనేక రకాలుగా సహాయం రూపంలో మేమే వారి వద్ద నుండి లబ్ధి పొందాము కానీ వారు మా వద్ద ఒక రూపాయి కూడా ఆశించలేదు వ్యాపారస్తులు అన్నారుఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో మా నడవడిక మా పనితీరు మీరు చూశారు మేము మీకు మంచి చేసాము అనుకుంటేనే పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వండి.వ్యాపారస్తులు ఎవరు వచ్చిన పార్టీలకు అతీతంగా వారిని కాదనకుండా నాకు సాధ్యమైనంత సహాయం చేశాను మీకు మంచి చేశాము మీరు సాయం చేసి మళ్ళీ ఆశీర్వదిస్తే ఇంకా ఎక్కువ మంచి చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.పచ్చ పత్రికల్లో మాపై దుష్ప్రచారాలు చేస్తున్నారు ఈ దుష్ప్రచారాలు ఓ పత్రికలో గత రెండు రోజుల క్రితం మాపై దుష్ప్రచారం చేయడానికి ఒక పేజీ మొత్తం మాకే కేటాయించారు ఇప్పటినుండి కాదు ఎప్పటి నుండే ఇదేవిధంగా దుష్ప్రచారం చేస్తున్నారు వ్యాపారస్తులందరూ ఇక్కడే ఉన్నారు మీరే చెప్పండి ఎప్పుడైనా మీ వద్ద మేము ఏమైనా ఆశించామా అని వ్యాపారస్తుల ను అడిగిన ఎమ్మెల్సీ వ్యాపారస్తులు సమాధానంగా మీరు ఎప్పుడు మా వద్ద రూపాయి ఆశించలేదు మీరే మాకు సహాయం చేశారని బహిరంగంగా చెప్పారు.గాంధీ



సెంటర్లో ఎన్నో ఏళ్లుగా గాంధీ విగ్రహాన్ని పట్టించుకునే నాధుడు లేదు మేము అధికారంలోకి వచ్చాక లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకెక్కిన 25 అడుగుల గాంధీ విగ్రహాన్ని నెలకొల్పాము గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ఆయన ముని మనవడు తరుణ్ గాంధీ వద్దకు వెళ్లాను ఆయన వద్దకు వెళ్లి ఆయనను ఆహ్వానించాను కానీ ప్రతిపక్షాల వారు ఎన్నో విధాలుగా అడ్డుపడ్డారు కోర్టులుకెళ్లారు గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించకుండా తరుణ్ గాంధీని రాకుండా చేశారు.ఆర్యవైశ్య నాయకులు చల్లా బ్రహ్మం మాట్లాడుతూ కరోనా సమయంలో ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు వ్యాపారస్తులు అండగా ఉన్నారని 2019 ఎన్నికల ముందు ఇదేవిధంగా సమావేశం ఏర్పాటు చేశాము అప్పుడు వ్యాపారస్తులు నన్ను అడిగారు ఒకవేళ గెలిచాక అరుణ్ టాక్స్ ఉంటుందేమో అని వ్యాపారస్తులు భయపడ్డారు ఇప్పుడు ఈ సమావేశంలో మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను గెలిచిన తర్వాత ఈ ఐదేళ్లలో ఒక రూపాయి చందా అని అడిగారా ఒక్క రూపాయి కూడా అడగలేదు అని వ్యాపారస్తులు బహిరంగంగా తెలిపారు మొండితో ఒక బ్రదర్ సాయం చేసే వారే కాని చందాలు వసూలు చేసేవారు కాదని వాళ్ళ సొంత డబ్బులే సాయం చేస్తారని చల్లబ్రహ్మం అన్నారు. గోపు శ్రవణ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు చాలా నామినేటెడ్ పదవులు మొండితోక బ్రదర్స్ ఇచ్చారు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవాడ దుర్గ గుడి పాలకమండలి సభ్యురాలుగా రామాలయ గుడి చైర్మన్ సూపర్ మార్కెట్ చైర్మన్ ఇలా అనేక పదవులు ఆర్యవైశ్యులకు దక్కాయి అని ఆయన అన్నారు.

రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువగానే ఆర్యవైశ్యులకు సహాయం చేస్తారని ఇంకా ఎన్నో పదవులు ఆర్యవైశ్యులకు దక్కే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే బాబు రావాలి

**-తిరువూరులో వైసిపికి భారీ షాక్**
**-వైసిపికి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరిన నేతలు**
**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

విజయవాడ, మేజర్ న్యూస్ : జగన్ అభివృద్ధి చేస్తాడని ఆశించి ప్రజలు ఒక్క చాన్స్ ఇస్తే వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయటమే కాదు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులతో నట్టేట ముంచాడు. రాష్ట్రంలో నియంతృత్వ పాలనకి ముగింపు పలికి చంద్రబాబు నాయకత్వంలో సుపరిపాలనకు స్వాగతం పలకాలని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తిరువూరు రూరల్ మునకుళ్ళ గ్రామానికి చెందిన 50 మంది వైసిపి నేతలు , కార్యకర్తలు టిడిపిలో జాయిన్ అయ్యారు.



వైసిపి వీడి టిడిపి చేరిన వైసిపికి చెందిన కృష్ణా జిల్లా గొర్రెల,మేకల పెంపకం దార్ల సహకార యూనియన్ మాజీ చైర్మన్ జి.రామృష్ణ యాదవ్, మాజీ జెడ్పీటీసి చెడుగొండి సర్వసతి యాదవ్, అఖిలభారతీయ యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచబంటి వెంకట్రాది యాదవ్, పరసా గోపికృష్ణా, పదిలం సత్యనారాయణకి కేశినేని శివనాథ్ పార్టీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ బిసిలు తెలుగుదేశం పార్టీకి వెన్నుముక అని, బిసిలకు టిడిపి అండదండగా వుంటుందని, 50 ఏళ్ల నిండిన బిసిలకు నాలుగువేల రూపాయలు పెన్షన్ అందించబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు నరసింహాచౌదరి, డాక్టర్ సంకె విశ్వనాథం, అబీద్ హుస్సేన్, డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో జగన్ కి ఓటమి తప్పదు

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-వైసిపి వీడిన వెల్లంకి గ్రామ ప్రెసిడెంట్**

విజయవాడ,మేజర్ న్యూస్ : ఈ ఎన్నికలు అరాచకం, అభివృద్ధి మధ్య



జరుగుతున్నాయి. ప్రజలందరూ అభివృద్ధినే కాంక్షించటంతో ప్రజాక్షేత్రంలో జగన్ కి ఓటమి తప్పదని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నందిగామ నియోజకవర్గం వీర్లపాడు మండలానికి చెందిన వైసిపి వెల్లంకి గ్రామ ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్ బీ, కుడిపిగంట యలమంద తోపాటుగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. నూకవరపు శ్రీనివాసరావు నేతృత్వంలో పార్టీలో చేరటానికి వచ్చిన వీరందరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో వైసిపి త్వరలోనే ఖాళీ కానుందన్నారు. జగన్ అరాచకాలు మోసాలు అర్థం చేసుకుని ఆపార్టీ వీడి... రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని నమ్మి టిడిపిలోకి రావటం ఆనందంగా వుందన్నారు.మీ ఏ సమస్య వచ్చినా తంగిరాల సౌమ్యతో పాటు తాను కూడా అండగా వుంటానని మాట ఇచ్చారు.మే 13న అందరూ ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కంచికచర్ల మండల పార్టీ ప్రెసిడెంట్ కోగంటి బాబు, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షులు చిరుమామిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### గడప గడపకు

# వైసీపీ కార్యక్రమంలో జోగి రాజీవ్

ఉయ్యూరు,మేజర్‌న్యూస్: మండలంలోని ఆకునూరు గ్రామంలో మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులువైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి-అవినాష్

విజయవాడ తూర్పు,మేజర్‌న్యూస్:తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్,కరెన్సీ నగర్,కనకదుర్గ నగర్,గణేష్ నగర్,కామినేని నగర్,డొంక రోడ్,విజయలక్ష్మి కాలని,శ్రీరామచంద్ర నగర్,నాగార్జున కాలని ప్రాంతాలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసితూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ ప్రచారం నిర్వహించారు.ఆయనతో పాటు స్థానిక



కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక,వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.ఈసందర్భంగా అవినాష్ మాట్లాడుతూ ప్రతీ గడపలో జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు.అభివృద్ధి లేదు అనే టిడిపి నేతలు 3వ డివిజన్ లో పర్యటిస్తే తెలుస్తుందని తెలిపారు.5 సంవత్సరల్లో జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయమని కోరారు.ఈ డివిజన్ మొత్తం రోడ్లు, వేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.టీడీపీ ఎంఎల్ఏ కి ఈ ప్రాంతం, నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.మాటలు తప్ప చేతలు గద్దె కి తెలియదన్నారు.అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే చరిత్ర గద్దె దని ఆయన ఆరోపించారు.అభివృద్ధి సంక్షేమం చూసి మీ బిడ్డగా నాకు,ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం:జోగి రమేష్

తాడిగడప,మేజర్‌న్యూస్:పట్టణంలోని యనమలకుదురు కట్టలు ప్రాంతంలో నందు ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, పట్టణంలో ఉన్న ప్రతి



సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**-13వ వార్డు బాపూజీ నగర్ కు చెందిన 100మంది టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరిక**

**-వైసీపీలోకి ఆహ్వానించిన రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశి భూషణ్,పట్టణ అధ్యక్షుడు గొర్ల శీను,మొండ్రు వెంకటేశ్వరరావు**

**-365...430 అడుగుల ఫ్లాట్లకు కూడా రాబోవు జగనన్న ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది**

**-లంచాలకు తావు లేకుండా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు**

**-మే 13 జరిగే ఎన్నికల పోలింగ్ లో ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కండి**

గుడివాడ 08,మేజర్‌న్యూస్: గుడివాడ పట్టణం 13వ వార్డు బాపూజీ నగర్ కు చెందిన వందమంది టీడీపీ కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుడివాడ వైసిపి ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశి భూషణ్.... పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను పార్టీ కండువాలు కప్పి... టిడిపి కార్యకర్తలను... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. జగనన్నకు మద్దతుగా.... గుడివాడలో కొడాలి నానిను భారీ మెజార్టీతో గెలిపించడంలో తామంత భాగస్వామ్యం అవుతామని పార్టీలో చేరిన నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు.... అవి అమలవుతున్న తీరును చూసి ప్రతి ఒక్కరు ఆకర్షితులై వైసీపీలో చేరుకున్నారన్నారు. లంచాలకు తావు లేకుండా అర్హులైన వారి అందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందుతుండటంతో ప్రజలందరూ ఎంతో సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు, మహిళలు, యువత సీఎం జగన్ కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ కు.... గుడివాడలో కొడాలి నానికు మేమంతా అండగా ఉంటామని ప్రజలందరూ ఒక నిర్ణయానికి వచ్చారని గొర్ల శ్రీను అన్నారు.మీ వెంటే మేము ఉన్నామని భరోసా



కల్పించడానికి.... 13వ వార్డు బాపూజీ నగర్ నుండి పెద్ద సంఖ్యలో నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారని.... ఇలా ప్రతి వార్డు నుండి భారీగా చేరికలు జరుగుతున్నాయని గొర్ల శ్రీను తెలిపారు.గుడివాడ నియోజకవర్గంలో ఐదోసారి కూడా ఎమ్మెల్యే కొడాలి నానిను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని,రాష్ట్రంలో కోట్లాదిమంది ప్రజల గుండెల్లో సీఎం జగన్ గూడుకట్టుకున్నారన్నారు.అర్హతే ప్రామాణికంగా గుడివాడ నియోజకవర్గంలో వేలాదిమంది పేద మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను జగన్ ప్రభుత్వం నిజం చేసిందన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని కృషి ఫలితంగానే గుడివాడ పట్టణంలో 16 వేల మందికి అన్ని రకాల మౌలిక వసతులతో కూడిన మెగా టౌన్షిప్ నిర్మితమైందని గొర్ల శీను అన్నారు. జగనన్న స్థలం పొందిన వారికి ప్రభుత్వం అనేక రాయితీలు కల్పించిందని తెలియజేశారు. టిడ్కో లబ్దిదారుల్లో.... 25వేలు చెల్లించాల్సిన లబ్దిదారులకు ఇల్లు ఉచితంగా ఇచ్చామని.... ఇతర లబ్దిదారులకు రాయితీలు కల్పించడమే కాకుండా వేలాదిమందికి ఫ్లాట్లను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రజలందరూ సీఎం జగన్కు మద్దతుగా నిలుస్తు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి ఎమ్మెల్యేగా కొడాలి నానిను... ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గొర్ల శ్రీను విజ్ఞప్తి చేశారు. వైసిపి నాయకులు పింకీ... మొండ్రు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 13వ వార్డు టిడిపి కార్యకర్తలు కంచర్ల అంజమ్మ ,మెరుగు కమల్ ,తుమ్మేటి నాగరాజు ,పెయ్యల పండు ,పిల్లి విశ్వేశ్వరరావు ,రాయపూడి భాను, తుమ్మాటి రమణ ,కరుణాకర్ రావు ,మెరుగు జానకి రాజు ,గంటా బాబు ,జక్కుల సంపత్, ఖలీల్ బేక్ ,పోతుల ప్రసాదు ,ఎండి ఆసిన్ ,పెయ్యల రాజేష్, పూసల మేరి,మెరుగు రాజేష్ ,మేడేపల్లి దిలీప్ కుమార్ ,ఖమ్మం కుమార్ తదితర వందమంది వైసీపీలో చేరిన వారిలో ఉన్నారు.

---

ప్రజలకు అనుకూలమైన

# ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి

**గన్నవరం సభలో సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారామ్ ఏచూరి పిలుపు**

గన్నవరం,మే8,మేజర్‌న్యూస్: మోడీ పాలన లో ప్రజాస్వా మ్యం లౌకిక తత్వం రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయని, అందువల్ల ప్రజలకు అనుకూలమైన ప్రత్యా మ్నాయ ప్రభుత్వాన్ని ఓటు ద్వారా ఎన్నుకోవాలని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి అన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే హిందుత్వ ఎజెండా అమలు చేసేందుకు రాజ్యాంగాన్ని పక్కన పెడతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రజల ముందు కు వచ్చిన ఇండియా వేదిక పార్టీలను గెలిపించాలని పిలుపు పిలుపు నిచ్చారు. కృష్ణాజిల్లా గన్న వరం మండ లం దావాజీగూడెం పామర్తినగర్లోని ఎస్‌విఆర్ ఫంక్షన్ హాలులో ఇండియా వేదిక బలపర్చిన సిపిఎం గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, బందరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గొల్లు కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఆయన మాట్లాడారు. మతోన్మాద బిజెపిని గద్దె దించటం కోసం దేశవ్యాప్తంగా 26 పార్టీలతో ఇండియా బ్లాక్ని ఏర్పాటు చేశామన్నారు. దేశాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టిస్తూ రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్న బిజెపిని ఇంకా పాలనలో ఉంచకూడదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేంద్రంలోని బిజెపి పాలకులు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీరని ద్రోహం చేస్తూనే ఉన్నారని, అన్ని మతాలప్రజలూ కలిసి మెలిసి అన్నదమ్ముల్లా మెలుగుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంలా ఉంటున్నారన్నారు. కానీ మైనార్టీల పట్ల విద్వేషాన్ని రెచ్చగొట్టి వివక్షతను కూడా బిజెపి ప్రదర్శిస్తోందన్నారు. వైసిపి, టిడిపి, జనసేనలు రాజ్యాంగ లౌకిక విలువలను కాపాడేందుకు ప్రయత్నించకపోగా బిజెపికి కొమ్ము కాస్తుండటం దుర్మార్గ పూరితమన్నారు. దేశంలో బిజెపిని ఓడించటం, రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని రద్దుచేసే బిజెపితో భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జనసేనలను, మద్దతు ఇస్తున్న వైసిపిని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం ఎలాంటి నిధులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కేంద్రప్రభుత్వ సంస్థలకు భూములు కేటాయించినా భవనాలు నిర్మించలేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా చేయటంలో బిజెపి పాత్ర ఉందని గుర్తుచేశారు. పోలవరానికి, కడప ఉక్కుకు నిధులను నిరాకరించిందన్నారు.




వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రా ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీని ఎగ్గొట్టింది. రైల్వే జోన్ విషయంలో మోసం చేసిందన్నారు. ఇవన్నీ చాలవన్నట్లుగా మన విశాఖ ఉక్కును తెగనమ్మటానికి సిద్ధమైందని విమర్శించారు. రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందంటూ ఐదేళ్లక్రితం విమర్శించిన చంద్రబాబు, పవన్‌తో కలిసి ఇప్పుడు అదే బిజెపితో జత కట్టి ఏకంగా ఎన్‌డిఎ కూటమిలో చేరారని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన వారితో చేతులు కలిపి రాష్ట్ర అభివృద్ధి ఎలా సాధిస్తారో చంద్రబాబు, పవన్ చెప్పగలరా? అంటూ విమర్శించారు. బిజెపి పాలనలో అమృత కాలం నడుస్తుందని మోడీ చెబుతున్నారనీ, ప్రజలకు విషయాన్ని, కార్పొరేట్ శక్తులకు అమృతాన్ని పంచుతున్నారని ఎద్దేవా చేశారు. విషపూరిత కాలమని విమర్శించారు. కార్పొరేట్లతో కుమ్మక్కై అదానీ, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు దోచిపెడుతూ, మరో పక్క ప్రజలపై భారాలను మోపుతూ మోడీ ప్రభుత్వం నడ్డివిరుస్తోందన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల బండారంతో కార్పొరేట్ బిజెపి అవినీతి బట్టబయలైందన్నారు. దేశంలో ఎన్నికల బాండ్ల ద్వారా అత్యధిక లబ్ది పొందింది బిజెపియేనని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఏచూరి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి, టిడిపి, జనసేన కూడా లబ్దిపొందాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాట్లాడుతూ వైసిపి టిడిపిలపై ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీలను బిజెపి సమూలంగా నాశనం చేస్తుందని జోస్యం చెప్పారు. బిజెపి విష కౌగిలిలో చంద్రబాబు ఇరుక్కుపోయాడని, కనిపించకుండా జగన్ అదే మార్గాన్ని అనుసరిస్తున్నాడని వీరిద్దరికీ పోయేకాలం దాపురించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యదర్శులు వై.నరసింహారావు, టి. తాతయ్య, సిపిఎం రాష్ట్ర నాయకురాలు కాట్రగడ్డ స్వరూపరాణి, సిపిఐ గన్నవరం సమితి కార్యదర్శి వాసుదేవరావు తదితరులు పాల్గొ న్నారు.

---

## జంక్షన్ లో జైపూర్ బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ ధన్కడ్ సందడి

హనుమాన్ జంక్షన్, మే 8, మేజర్ న్యూస్ : రాజస్థాన్లోని జైపూర్ బిజెపి ఎమ్మెల్యే కుల్దీప్ ధన?డ్ హనుమాన్ జంక్షన్ లో సందడి చేశారు. బుధవారం సాయంత్రం నరసాపురం నుంచి విజయవాడ రోడ్డు మార్గాన వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో హనుమాన్ జంక్షన్ ఆగారు. హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూజివీడు రోడ్ లోని అంబికా ఎలక్ట్రికల్స్ చేరుకుని తమ గ్రామానికి చెందిన రాజస్థానీయులతో కొద్దిసేపు ముచ్చటించారు. కుశల ప్రశ్నలు అడిగిన ఆయన తమ గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం ఎంపీ సెగ్మెంట్కు బీజేపీ ఎన్నికల పరిశీలకుడిగా వచ్చానని పది రోజులుగా నరసాపురం లోనే ఉన్న తాను హైదరాబాదు వస్తున్న రాజస్థాన్ సీఎం కలిసేందుకు హైదరాబాదు వెళు తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాపత్ లక్ష్మణ్ రామ్, ప్రజాపత్ కల్పేష్, పర్వేన్, పర్వీణ్ సింగ్, గోవర్ధన్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి రాజశేఖర్, స్థానిక వ్యాపారులు శ్రీనివాసరావ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జనసైనికులు కూటమి అభ్యర్థులకే ఓట్లు వేయండి : పవన్ కళ్యాణ్

## యార్లగడ్డ ను, బాలశౌరిని భారీ మెజార్టీతో గెలిపించండి

హనుమాన్ జంక్షన్, మే 8, మేజర్ న్యూస్ : జన సైనికులు ఈ నెల 13వ తేదీ జరగనున్న సాధారణ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం టిడిపి, జనసేన, బిజెపిలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నామని, ఈ పొత్తుకు రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలియజేశారని చెప్పారు. రాష్ట్రంలో అరాచక పాలన అరికట్టేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక ధరలు పెరిగిపోవడంతో భవన నిర్మాణ కార్మికుల పై తీవ్ర ప్రభావం చూపించాయి అన్నారు. ప్రతిపక్ష నాయకుల పై వేధింపులు దాడులు బూతులతో విరుచుకు పడటం మినహా ఈ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ



ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలియజేశారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉచితంగా ఇసుకను ఇచ్చి భవన నిర్మాణ రంగ కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాన్నారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్



లో భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వంశీని నేను మంచివాడనుకుని మద్దతు తెలిపినట్లు చెప్పారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన అన్న ఎన్టీ రామారావు గారి కుమార్తె భువనేశ్వరి ని దారుణంగా అవమానించాడని ఇటువంటి విలువలు లేని రాజకీయ నాయకులకు సమాధి కట్టాలి అన్నారు. యార్లగడ్డ వెంకట్రావుకు బూతులు మాట్లాడటం రాకపోవటం వల్లే వైసీపీని వీడి టిడిపికి వచ్చారని, యార్లగడ్డ వెంకట్రావుకు, బాలశౌరి చీప్ రాజకీయాలు చేతకాక వైసీపీ పార్టీలో ఇమడలేకపోయారని తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ ఎప్పుడు వ్యక్తిగతంగా విమర్శలు తగదని గన్నవరంలో కొండలు గుట్టలు దోచుకుని బ్రహ్మ లింగయ్య చెరువు మట్టిని అక్రమంగా అమ్ముకుని కోట్లు గడించిన వంశీ ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మంచివాడు, మానవత్వం ఉన్న, విద్యావంతుడు యార్లగడ్డ వెంకట్రావుకు అందరూ అండగా ఉండాలని ఆయన్ను గెలిపించేందుకు జనసేన నాయకులు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రౌడీ ఎమ్మెల్యేకి భయపడతారా., సంస్కారవంతుడైన వారిని గెలిపించుకుంటారా.. అని ప్రజల్ని ఉద్దేశించి ప్రశ్నించారు. గన్నవరం అభివృద్ధికి తను పూర్తిగా అండగా ఉంటానని, ఎమ్మెల్యేగా వెంకట్రావు సహకారంతో గన్నవరం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బందర్ పార్లమెంట్ జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కుటమి అభ్యర్థులకు జనసైనికులు మద్దతుగా నిలవాలని, గన్నవరం నియోజకవర్గానికి కూటమి బలపర్చిన తెలుగుదేశం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు సైకిల్ గుర్తుపై, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా జనసేన అభ్యర్థి వల్లభనేని బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేయాలని, జనసేన ఓట్లు చీల కూడదని మొత్తం



ఓట్లన్నీ కుటమి అభ్యర్థులకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, బందర్ పార్లమెంట్ జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, పెనమలూరు అభ్యర్థి కేపీ సారథి, పెనమలూరు అభ్యర్థి బోడె ప్రసాద్, దెందులూరు అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, నాయకులు కొనకళ్ళ నారాయణ, చలమలశెట్టి రమేష్ బాబు, బండ్రెడ్డి రామకృష్ణ, గరికపాటి శివ, ఫణి తదితరులు పాల్గొన్నారు. జనసైనికులు వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థి వంశీకి ఓట్లు వేసి గెలిపించాలని కాకులపాడులో ప్రచారం

హనుమాన్ జంక్షన్, మే 8, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు సూరపనేని రాధాకృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ కాజా ప్రసాద్ ఎన్నికల నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గన్నవరం నియోజకవర్గం నుండి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఓట్లు వేయాలని కోరుతూ.. బుధవారం ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజలందరూ పేదల పక్షాన పోరాడుతున్న జగన్ మెహన్ రెడ్డికి అండగా నిలవాలని, రానున్న రోజుల్లో



ప్రజలందరూ వైస్సార్ సీపీకి మద్దతుగా నిలిచి, సంక్షేమ అభివృద్ధి పాలన కొనసాగేందుకు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ను ఎమ్మెల్యే గా మరియు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు. అదే విధంగా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ కు



ఓట్లు వేయవలసిందిగా గడప గడపకి తిరిగి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

తెలుగు రాష్ట్రాల్లో ప్రచురితమవుతున్న ప్రముఖ దిన పత్రిక ఎన్‌డిపి 'సూర్య'లో వ్యాపార, ఇతర ప్రకటనలు ఇచ్చి తమ పత్రికను ప్రోత్సహించాలి. ప్రకటనలకోసం ఈక్రింది నెంబర్లను సంప్రదించాలి.

1. 9603461255
2. 9494662279

# జనసేనని పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందించిన గన్నవరం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, సామాజిక వేత్తలు

హనుమాన్ జంక్షన్, మే 8, మేజర్ న్యూస్ : వారాహి విజయ భేరీ బహిరంగ సభలో భాగంగా బుధవారం హనుమాన్ జంక్షన్ వచ్చిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, సామాజిక వేత్తలు గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికై పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. బందరు పోర్టు అభివృద్ధి చేయుట గురించి, మచిలీపట్నం టు కల్లూరు (తెలంగాణా) బైపాస్ ఎన్.హెచ్.216హెచ్ రోడ్డు ఏర్పాటు మరియు చట్టప్రకారం భూములకు నష్టపరిహారం ఇప్పించాలని, గన్నవరం ఎయిర్పోర్టుకు సేకరించిన భూములకు ల్యాండ్ పులింగ్ లో అమరావతిలో ప్లాట్లు కేటాయింపు మరియు కౌలు బకాయిలు ఇప్పించాలని, సగ్గురు బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయర్ గాను, పర్యాటక అభివృద్ధి మరియు సాగునీరు, త్రాగునీరు అందించాలని, గన్నవరంలో ఐ.టి కారిడార్-మల్లవల్లిలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, పోలవరం కుడికాలువ ద్వారా సాగు, త్రాగునీరు అందించాలని మరియు చెరువులను నింపాలని, ఎన్.హెచ్-16 వేలేరు క్రాసింగ్(1068,800కి. మీ) వద్ద జాతీయ రహదారికి అండర్ పాస్ ఏర్పాటు చేయాలని, విజయవాడ-ఏలూరు మధ్యలో రైల్వేలైనులో ఎల్.సి(లెవల్ క్రాసింగ్) నెం. 334 వద్ద అండర్పాస్ ఏర్పాటు చేయాలని, ఈ నియోజకవర్గంలో మెట్ట ప్రాంతాల అభివృద్ధికి చింతలపూడి ఎత్తిపోతుల పథకం పూర్తి చేయాలని కోరుతూ పైన పేర్కొన్న పనులు వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని. కావున తమరు అమలు చేయించి అభివృద్ధికి తమరు కృషి చేయగలందులకు కోరారు. పరిశీలించిన జనసేనని పవన్ కళ్యాణ్ వినతిపత్రంలో ఉన్న అంశాలు కొన్ని కేంద్ర ప్రభుత్వం, మరి కొన్ని రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినవి ఉన్నది కావున బాలశౌరిని, యర్లగడ్డను ఓటు వేసి గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వారు సాధిస్తారని తెలియజేశారు. తప్పకుండా కూటమి విజయం సాధించిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ చలమలశెట్టి రమేష్ బాబు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు దయ్యాల రాజేశ్వరరావు, రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, కే రాంబాబు, ఏ రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.